ప్రజాశక్తి
బుధవారం 5 జూన్ 2024 పేజీలు 8



విజయనగరం



పార్వతీపురం మన్యం

టిడిపి ఘన విజయం



ఎస్.కోటలో సంబరాలు చేసుకుంటున్న టిడిపి, జనసేన శ్రేణులు

సైకిల్ జోరులో ఫ్యానుకు విరిగిన రెక్కలు

- విజయనగరం, మన్యం జిల్లాల్లోని 11 అసెంబ్లీల్లోనూ కూటమిదే హవా
- ఎమ్‌పి కలిశెట్టికి భారీ మెజార్టీ
- సిపిఎం అరకు ఎమ్‌పి అభ్యర్థికి 1,23,129 ఓట్లు
- అన్నిచోట్లా తొలి నుంచీ ఆధిక్యత
- ఢీలాపడ్డ వైసిపి నాయకులు, శ్రేణులు



లోకం నాగమాధవి
నెల్లిమర్ల

విజయనగరం జిల్లా విజేతలు



కిమిడి కళావెంకటరావు
చీపురుపల్లి




కోళ్ల లలితకుమారి
శృంగవరపుకోట



కొండ్రు మురళీమోహన్
రాజాం



అదితి గజపతిరాజు
విజయనగరం



బేబినాయన
బొబ్బిలి



కొండపల్లి శ్రీనివాస్
గజపతినగరం

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో టిడిపి, జనసేన పార్టీలు ఘన విజయం సాధించాయి. సైకిల్ జోరులో ఫ్యానుకు రెక్కలు విరిగిపోయినంత పనైంది. ఈ రెండు జిల్లాల్లోని 11 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కచోట కూడా వైసిపి గెలవలేకపోయింది. పోటీచేసిన తొమ్మిది స్థానాల్లో టిడిపి, రెండు చోట్ల జనసేన విజయఢంకా మోగించాయి. గత ఎన్నికల్లో వైసిపి క్లీన్‌స్వీప్ రికార్డును టిడిపి - జనసేన కూటమి తిరగరాసింది. అంతకు ముందు 1994 నాటి సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి విజయనగరం జిల్లాలోవున్న 12 అసెంబ్లీల్లోనూ టిడిపి సాధించిన విజయాన్ని మరోసారి గుర్తుచేసింది. విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు వైసిపి అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌పై 2,49,351 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.



ఎన్నికైనట్లు కలిశెట్టి అప్పలనాయుడుకు ధ్రువపత్రం అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి



విజయనగరంలో ఓట్ల లెక్కింపులో నిమగ్నమైన సిబ్బంది

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయనగరం అసెంబ్లీలో టిడిపి అభ్యర్థి పి.అదితివిజయలక్ష్మి గజపతిరాజు వైసిపి అభ్యర్థి (మాజీ డిప్యూటీ స్పీకర్) కోలగట్ల వీరభద్రస్వామిపై 60,609 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మూడవ స్థానంలో విజయనగరం మాజీ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి మీసాల గీతకు 2,054 ఓట్లు పడ్డాయి. చీపురుపల్లిలో వైసిపి అభ్యర్థి (మాజీ మంత్రి) బొత్స సత్యనారాయణపై టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు 11,971 మెజార్టీతో గెలిచారు. మూడో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి జమ్ము ఆదినారాయణ 4,087 ఓట్లు సాధించారు. గజపతినగరంలో వైసిపి అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్యపై టిడిపి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ 25,301 ఓట్లు ఆధిక్యంతో గెలుపొందారు.

ఎస్.కోటలో సిట్టింగ్ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుపై టిడిపి అభ్యర్థి కోళ్ల లలిత కుమారి 38,790 ఓట్ల మెజార్టీతో (మిగతా..3లో)

పార్వతీపురం మన్యం జిల్లా విజేతలు



గుమ్మిడి సంధ్యారాణి
సాలూరు



బోనెల విజయ్‌చంద్ర
పార్వతీపురం



తోయక జగదీశ్వరి
కురుపాం



నిమ్మక జయకృష్ణ
పాలకొండ

మంత్రులకూ తప్పని ఓటమి

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జగన్ ప్రభుత్వంలో పనిచేసిన ముగ్గురు మంత్రులకు కూడా ఓటమి తప్పలేదు. ముఖ్యంగా వైసిపి ప్రభుత్వంలో మంత్రి బొత్స అత్యంత కీలకంగా వ్యవహరించారు. నియోజక వర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు ప్రజల్లో చర్చ జరిగినప్పటికీ సిఎం జగన్మోహన్‌రెడ్డిపై ఉన్న వ్యతిరేకత ఆయన్ని ఓటమిపాలు చేసింది. దీనికితోడు ఆయన సతీమణి బొత్స ఝాన్సీలక్ష్మి విశాఖ ఎంపీగా పోటీ చేయడంతో ఎక్కువ సమయం అక్కడే కేటాయించారు. ఆయన పోటీచేస్తున్న చీపురుపల్లి నియోజక వర్గంపై తగినంత దృష్టిపెట్టలేక పోయారు. మరోవైపు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు బొత్స కుటుంబానికి (మిగతా..3లో)



బొత్స సత్యనారాయణ



పీడిక రాజన్నదొర

నెల్లిమర్లలో మాధవికే పట్టం

ప్రజాశక్తి - పూసపాటిరేగ

సంక్షేమమే కాదు... అభివృద్ధి కూడా కావాలంటూ నెల్లిమర్ల నియోజకవర్గం ఓటర్లు కూటమికే పట్టం కట్టారు. మార్పు కోరుకుని లోకం మాధవిని ఎమ్మెల్యేగా 39,829 ఓట్ల మోజార్టీతో గెలిపించుకున్నారు. ఆమెకు 1,99,015 పోలవ్వగా, వైసిపికి 70,086 ఓట్లు పోలయ్యాయి. మూడో స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి సరగడ రమేష్‌కుమార్‌కు 1667 ఓట్లు రాగా, నోటాకు 3305 ఓట్లు పడ్డాయి. భోగాపురం, నెల్లిమర్ల ఉమ్మడి నియోజకవర్గ చరిత్రలో మొదటి సారిగా మహిళా ఎమ్మెల్యేగా ఆమె రికార్డు నమోదు చేశారు. తూర్పు కాపులే ఈ నియోజకవర్గంలో గెలుస్తారన్న ఆలోచనలకు పాతరేశారు. 5 దశాబ్ధాల కాపుల కోటను బద్దలు కొట్టి అందరిని ఔరా అనిపించారు.

ప్రజల్లోకి బలమైన ప్రచారం

ఒక్క అవకాశం ఇస్తే ఈ ప్రాంతంలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానన్న మాధవి ప్రచారం ప్రజల్లోకి బలంగా వెల్లింది. ఇదే గెలుపు మంత్రమని జనసేన బావిస్తోంది. టిడిపి అధినేత చంద్రబాబును సిఎంగా చూడాలన్న కసితో ప్రతి కార్యకర్త పనిచేయడంతోనే వైసిపి కుంభస్థలాన్ని బద్దల కొట్టామంటూ టిడిపి చెప్పుకొస్తుంది. ఏది ఏమైనా కూటమంతా కలసి పనిచేసి విజయకేతనం ఎగరేశారు. అన్యూహ్యంగా జనసేనకు టికెట్ కేటాయింపు, టిడిపి నేతలు అలకలు ఈ వ్యవహారమంతా మొదట్లో కొంత ఇబ్బంది పెట్టినా అధినేతలు సర్ధిచెప్పడంతో సమస్య సానుకూలంగా సద్దుమనిగింది. నేతలంతా గెలుపుపై దృష్టి పెట్టి పనిచేశారు. మేనిపెస్టోలోని సూపర్ సిక్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయం సాధించారు.

ప్రతి రౌండులోనూ ఆధిక్యత

నెల్లిమర్ల నియోజకవర్గంలో 2,13,551 ఓట్లుండగా 248 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన ఎన్నికల్లో 1,88,456 ఓట్లు పోలయ్యాయి. అందులో 2,121 మంది పోస్టల్‌బ్యాలెట్, హోమ్ ఓటింగ్ వినియోగించుకున్నారు. మొత్తం 18 రౌండులు లెక్కింపునకు ఏర్పాట్లు చేశారు. మొదటి పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు నుంచి జనసేన అభ్యర్థి దూసుకుపోయింది. అన్నిరౌండ్లలోనూ జనసేన మెజార్టీ సాధించింది.

బద్దుకొండకు ఘోర పరాభవం

2019 సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోనే అత్యధిక ఓట్లు 28 వేలు పైగా మోజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుకు ఓటమి తప్పలేదు. కూటమి అభ్యర్థి లోకం మాదవిపై 40,397 ఓట్ల తేడాతో ఓటమి చవిచూసారు. 2024 ఎన్నికల్లో బడ్డుకొండపై టిడిపి ఎమ్మెల్యే అభ్యర్ధిగా కర్రోతు బంగారాజు పోటీ చేసి బారీ మెజార్టీతో గెలుస్తాడని అందరూ ఊహించారు. కానీ అనూహ్యంగా రాజకీయ పరిణామాలు జనసేన అభ్యర్థి లోకం మాధవికి నెల్లిమర్ల టికెట్ కేటాయించారు. దీంతో బడ్డకొండకు ఓటమి లేదంటూ నియోజకవర్గంలో పెద్ద చర్చ జరిగింది. ఈసారి 50 వేల ఓట్లు మెజార్టీతో బడ్డుకొండ విజయం సాదిస్తాడని అంచనా వేశారు. కానీ అంతా తారుమారయ్యింది. టిడిపి నేతలు, కార్యకర్తలు మాదవికి మద్ధతు లెలిపారు. దీంతో బడ్డకొండకు ఓటమి తప్పలేదు. బడ్డుకొండతో ఉన్న సర్పంచ్, ఎంపిటిసి స్ధాయి నాయకులంతా ఎన్నికల సమీపిస్తున్న సమయంలో బడ్డుకొండతో విభేదాలు వల్ల పార్టీని వదిలేశారు. దీంతో నాలుగు మండలాల్లో తీవ్ర నష్టం జరిగింది.

బొత్సతో విభేధాలూ ఓటమికి కారణమే

మంత్రి బొత్స సత్యనారాయణతో విభేదాలు బడ్డుకొండ అప్పలనాయుడు ఓటమికి ప్రదాన కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 2024 ఎన్నికలు తర్వాత మంత్రి బొత్స, బడ్డుకొండకు కుటుంబపరంగా విభేదాలు తలెత్తాయి. అవి చినికి చినికి గాలివానలా మారాయి. ఆ విభేదాలు రాజకీయంలోకి వచ్చాయి. బొత్స సత్యనారాయణ తమ్ముడు లక్ష్మణరావు బడ్డుకొండ ఓటమికి పనిచేసినట్లు తెలిస్తోంది. నియోజకవర్గంలో లక్ష్మణరావుకు గెలిచే పట్టులేకపోయినా ఓడించే శక్తి ఉంది. దీంతో బడ్డుకొండకు వైసిపి నుంచి టికెట్ ఇస్తే ఓడిస్తామని ముందునుండే పరోక్షంగా సందేహాలు అందించారు. అయితే బడ్డుకొండకే టికెట్ కేటాయించడంతో లక్ష్మణరావు బహిరంగగానే బడ్డకొండకు వ్యతిరేకంగా ఎన్నికల్లో పనిచేశారు. లక్ష్మణరావు అనునాయులందరినీ జనసేనలోకి పంపించాడు. దీంతో నాలుగు మండలాల్లో వైసిపికి కొంత నష్టం వాటిల్లింది. ఓటమికి ఇది కూడా ఒక కారణంగా చెబుతున్నారు. నెల్లిమర్ల మిమ్స్ ఉద్యోగులు కూడా వైసిపికి వ్యతిరేకంగా పనిచేయడం కూడా జనసేన గెలుపునకు కలిసొచ్చిన అంశంగా చెప్పుకోవచ్చును.



విజయ చిహ్నాన్ని చూపిస్తున్న జనసేన నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి

నెల్లిమర్లలో సంబరాలు

నెల్లిమర్ల: నియోజకవర్గ కేంద్రంలో కూటమి నాయకులు గెలుపు సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం ఎన్నికల ఫలితాల్లో కూటమి అభ్యర్థి లోకం నాగ మాధవి ఎమ్మెల్యేగా గెలవడంతో టిడిపి, జనసేన శ్రేణులు నగర పంచాయతీ పరిధి నెల్లిమర్ల, జరజాపుపేట, గ్రామీణ ప్రాంతాలు కొండ గుంపాం, మొయిద నారాయణ పట్నంలో గెలుపు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన నాయకులు మాట్లాడుతూ కూటమి పై నమ్మకంతో ఎన్నికల్లో గెలిపించారని వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లెంక అప్పల నాయుడు, రెడ్డి వేణు, పతివాడ గోవింద రావు, జన సేన నాయకులు ఎంఎం నాయుడు, మద్దిల అప్పన్న, అవనాపు మురళీ కృష్ణ, పతివాడ అచ్చుం నాయుడు, మొయిద లక్ష్మణ రావు పాల్గొన్నారు.

భారీ బందోబస్తు

భోగాపురం: కౌంటింగ్ నేపథ్యంలో మండలంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలూ జరగకుండా ఉండేందుకు సి.ఐ రవికుమార్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా మహిళా ఎస్.ఐ సూర్యకుమారి, సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సీఐ ఆధ్వర్యంలో ఈ బృందం మండలంలో పర్యటించి గట్టి బద్రతా చర్యలు చేపట్టారు. ఎన్నికల సమయంలో ఏ.రావివలసలో స్వల్ప వివాదం జరగడంతో అక్కడ కూడా మంగళవారం బందోబస్తు ఏర్పాటు చేశారు. గూడెపువలస, లింగాలవలస, చేపలకంచేరు గ్రామాల్లో సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఎటుంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

రెండు దశాబ్దాల తర్వాత బొబ్బిలి కోటపై టిడిపి జెండా

ప్రజాశక్తి-బొబ్బిలి

బొబ్బిలి కోటపై రెండు దశాబ్దాల తర్వాత టిడిపి జెండాను ఎగురవేశారు. 1999లో రాజులు రాజకీయ రంగప్రవేశం చేయడంతో అప్పటి నుంచి వారు ఏపార్టీలో ఉంటే ఆపార్టీ విజయకేతనం ఎగుర వేసింది. టిడిపి స్థాపించిన తర్వాత జరిగిన ఎన్నికల్లో 1983, 1985, 1994లో టిడిపి విజయం సాధించగా 1989, 1999, 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 2014, 2019లో జరిగిన ఎన్నికల్లో వైసిపి గెలుపొందింది. 1999లో రాజులు రంగప్రవేశం చేసి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి పెద్దింటి జగన్మోహనరావు విజయానికి కృషి చేశారు. 2004 ఎన్నికల్లో నేరుగా రాజకీయాల్లోకి వచ్చిన రాజులు 2014లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన సుజయకృష్ణ రంగారావు విజయం సాధించారు. 2014లో గెలుపొందిన సుజయ్‌నాయన జిల్లా సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణను వ్యతిరేకించి వైసిపిని వీడారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా సుజయనాయన పోటీ చేసినప్పటికీ వైసిపి అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు చేతిలో ఓటమి చెందారు. తాజాగా ఎన్నికల్లో బేబినాయన విజయం సాధించి టిడిపి జెండాను బొబ్బిలి కోటపై ఎగురవేశారు.

ప్రజలకు అండగా ఉంటా : బేబినాయన

బొబ్బిలి : ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని బేబినాయన అన్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం జెఎన్‌టియు వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన తనను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించారని చెప్పారు. ఎంతో నమ్మకంతో తనను గెలిపించిన ప్రజలకు అండగా ఉంటామని చెప్పారు. తన గెలుపుకు సహకరించిన మాజీఎమ్మెల్యే తెంటు రాజా, తన సోదరుడు సుజయనాయన సహకారం మరువలేనిదన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తన గెలుపుతో కీలకపాత్ర పోషించారని చెప్పారు. తన గెలుపుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు చెప్పారు.

పిడుగుపాటుకు 20 మేకలు మృతి

ప్రజాశక్తి - వంగర

పిడుగుపాటుకు 20 మేకలు మృతి చెందగా, మరో ఐదు మేకలు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయి. ఈ ఘటన మండలంలోని నీలయ్య వలస సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన సమాచారం మేరకు.. పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలం చినగళావిల్లి గ్రామానికి చెందిన ముగడ అప్పయ్య తను మేకలతో పాటు వంగర మండలంలోని నీలయ్య వలస సమీపంలో చింతల చెరువు వద్ద ఉన్న మర్రిచెట్టు కిందన మంగళవారం సాయంత్రం ఉన్నారు. అదే సమయంలో వర్షం తో పాటు మేకల మందపై పిడుగు పడడంతో 20 మేకలు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఐదు మేకలు ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. సుమారు రెండు లక్షలకు పైబడి విలువ చేసే మేకలు మృతి చెందడంతో మేకల యజమాని కంటతడి పెట్టారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



మృతి చెందిన మేకలు

'కోళ్ల'దే కోట

- మూడోసారి విజయం సాధించిన లలితకుమారి
- 38,790 ఓట్ల భారీ మెజారిటీ
- జోష్‌లో తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి-జామి, శృంగవరపుకోట

శృంగవరపుకోట నియోజకవర్గంలో టిడిపి జెండా రెపరెపలాడింది. రాష్ట్ర వ్యాప్తంగా వీచిన కూటమి గాలిలో శృంగవరపుకోట టిడిపి అభ్యర్థి కోళ్ల లలితకుమారి భారీ విజయం సాధించారు. లలితకుమారికి 111026 ఓట్లు పోలవ్వగా, వైసిపి అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావుకు 72,236 ఓట్లు పోలయ్యాయి. మూడో స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి గేదెల తిరుపతికి 1918 ఓట్లు, నోటాకు 1969 ఓట్లు పడ్డాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుపై 38,790 ఓట్ల మెజారిటీతో లలితకుమారి విజయదుందుబి మోగించారు. ఎన్నికల ఫలితాలు ఊహకు అందని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కూటమి జోరుకు ఫ్యాన్ విలవిల్లాడిన నేపథ్యంలోనే ఎస్.కోట ఫలితాలు ప్రస్ఫుటించాయి. ప్రధానంగా నియోజకవర్గంలో పట్టణ ప్రాంతాలైన ఎస్.కోట, కొత్తవలస ఓటర్లు వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయడం, కడుబండి గెలుపు ఆశలను గల్లంతు చేశాయి. కొత్తవలస మండలంలో దాదాపుగా 14,304 ఓట్ల మెజారిటీతో సైకిల్‌కు జై కొట్టారు. ఆ తరువాత స్థానంలో ఎస్.కోట పట్టణంలో లలితకుమారి 10,309 ఓట్ల మెజారిటీ సాధించారు. ఎల్.కోట మండలం నుంచి టిడిపికి 6,620 ఓట్ల మెజారిటీ ఇచ్చారు. వేపాడ మండలం నుంచి 3,161 ఓట్లు మెజారిటీని టిడిపి దక్కించుకుంది. చివరిగా జామి మండలం నుంచి 2,644 ఓట్లు ఆధిక్యం టిడిపికి లభించడంతో మొత్తంగా 20 రౌండ్లలో 38,790 ఓట్ల మెజారిటీతో కోళ్ల లలిత కుమారి మూడోసారి కోటలో అధికార పీఠాన్ని కైవశం చేసుకున్నారు.



ఎన్నిక ధ్రువపత్రాన్ని అందుకుంటున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

ఈ నేపథ్యంలోనే నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లు సంబరాల్లో మునిగి తేలుతున్నారు.

నిత్యం ప్రజల్లో ఉన్నా..

ఎన్ఆర్ఐ, స్థానికేతరుడని ఎంతోమంది ఆరోపణలు చేసినా, నిత్యం ప్రజల్లోనే ఉన్నా కానీ ప్రజలు మార్పును కోరుకుంటే వారి మాటే నెరవేరుతుంది. ఇది కడుబండి శ్రీనివాసరావు విషయంలో నిజమైంది. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కోళ్ల లలితకుమారిపై కడుబండి శ్రీనివాసరావు గెలుపొందినా, 2024 ఎన్నికలో ఇరువురి మధ్య పోటీ హోరాహోరీగా ఉంటుందని అందరూ భావించినా అంచనాలు తారుమార య్యాయి. లలిత కుమారిపై కడుబండి ఘోర పరాజయం పాల య్యారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 270 పోలింగ్ కేంద్రాలుంటే, సుమారు 30 చోట్ల మినహా ప్రతి కేంద్రం లోనూ టిడిపికి అధిక ఓట్లు లభించాయి. 20వ రౌండ్ వరకు ప్రతి రౌండ్‌లోనూ లలిత కుమారికే మెజార్టీ రావడంతో వైసిపి శ్రేణులు కంగుతిన్నాయి. నియోజకవర్గంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణతోపాటు రఘురాజు గ్రూపులు లలితకుమారి గెలుపులో కీలకపాత్ర పోషించాయని విశ్లేషకులు చెబుతున్నారు.

బేబినాయనకు బ్రహ్మరథం

44,648 ఓట్ల భారీ మెజార్టీ

ప్రజాశక్తి-బొబ్బిలి

బొబ్బిలి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన)కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి శంబంగి వెంకటచినప్పల నాయుడుపై బేబినాయన 44,648 ఓట్లు మెజారిటీతో ఘన విజయం సాధించారు. 19 రౌండ్లలో ఓట్లు లెక్కింపు జరగ్గా, ఒక రౌండ్ మినహా మిగతా అన్ని రౌండ్లలోనూ టిడిపి, జనసేన కూటమి అభ్యర్థి బేబినాయన మెజారిటీ కనబరిచారు. నిత్యం ప్రజలకు చేరువలో ఉంటున్న బేబినాయనకు నియోజకవర్గ ప్రజలు అండగా ఉండి ఓట్లు వేసి గెలిపించారు. సామాజిక వర్గం నినాదాన్ని తెరపైకి వైసిపి తెచ్చినప్పటికి తమకు కులం కాదు ముఖ్యం ప్రజాసేవ చేసిన బేబినాయన అంటూ ఓట్లు వేసి గెలిపించినట్లు ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థం అవుతుంది.

18రౌండ్లలో టిడిపిపి...ఒక రౌండ్‌లో వైసిపి ఆదిక్యత

నియోజకవర్గంలో 2లక్షల 31వేల 232 ఓట్లకు లక్షా 85వేల 774ఓట్లు పోలయ్యాయి. 19 రౌండ్లలో ఓట్లు లెక్కింపు చేయగా 18 రౌండ్లలో టిడిపి కూటమి అభ్యర్థి బేబినాయన ఆధిక్యత కనబరచగా ఒక రౌండ్‌లో మాత్రమే వైసిపి అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆధిక్యతను కనబరిచారు. 19 రౌండ్లు పూర్తయ్యేసరికి బేబినాయనకు **1,12,366ఓట్లు**, వైసిపి అభ్యర్థి శంబంగికి **67,718 ఓట్లు** వచ్చాయి. దీంతో బేబినాయన 44,648 ఓట్లు మెజారిటీతో విజయం సాధించి రికార్డు సృష్టించారు. కాంగ్రెసు అభ్యర్థి మరిపి విద్యాసాగర్ 4,782 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు. నోటాకు 2561 ఓట్లు పోలయ్యాయి. వైసిపి అభ్యర్థి శంబంగి రెండో రౌండ్‌లో మాత్రమే 97ఓట్లు మెజారిటీ సాధించారు. మిగిలిన అన్ని రౌండ్లలోనూ బేబినాయన మెజారిటీ సాధించారు.



ఆర్‌ఒ నుంచి ధ్రువపత్రాన్ని అందుకుంటున్న బేబినాయన

బేబినాయన ఆరో రౌండ్‌లో అత్యధిక మెజారిటీ 4515 ఓట్లు సాధించగా అత్యల్పంగా 18వ రౌండ్‌లో 384 మెజారిటీ సాధించారు.

నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజారిటీ

బొబ్బిలి నియోజకవర్గం చరిత్రలో బేబినాయన అత్యధిక మెజారిటీ సాధించి చరిత్ర సృష్టించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 16సార్లు ఎన్నికలు జరగ్గా 20వేలు ఓట్లు మెజారిటీ దాటి నలుగురు సాధించగా, బేబినాయన 40వేలు మెజారిటీతో రికార్డు సృష్టించారు. గతంలో 1985 ఎన్నికల్లో టిడిపి నుంచి శంబంగి వెంకట చినప్పల నాయుడు 44,648 ఓట్లు మెజారిటీ సాధించి మొదటి స్థానంలో ఉండగా, 1967లో స్వతంత్ర అభ్యర్థిగా ఎస్.ఆర్.కె రంగారావు 28,561ఓట్లు మెజారిటీ సాధించి రెండో స్థానం, 2009లో కాంగ్రెస్ అభ్యర్థి సుజయకృష్ణ రంగారావు 24,172 ఓట్లు మెజారిటీ సాధించి మూడో స్థానంలోను, 1962లో కాంగ్రెస్ అభ్యర్థి తెంటు లక్ష్మునాయుడు 20,333ఓట్లు మెజారిటీ సాధించి నాలుగో స్థానంలో వున్నారు. వీరందరి మెజారిటీని

అవనాపు విక్రమ్ దంపతుల రాజీనామా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

డిసిఎంఎస్ చైర్స్‌పర్సన్, యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జి పదవులకు, వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు అవనాపు విక్రమ్, అవనాపు భావన తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన మంగళవారం సాయంత్రం ఈమేరకు ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తు కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

అన్న దాడిలో తమ్ముడు మృతి

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని పెదభోగిలి పంచాయతీ పరిధి హడ్కోకాలనీలో మంగళవారం తమ్ముడిని అన్న కత్తితో పొడిచిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. హడ్కోకాలనీకి చెందిన గుజ్జల రవీంద్ర కుమార్ ఇంట్లో తన తమ్ముడు గుజ్జల హేమంత్ (42) కలప భద్రపర్చారు. ఇందులో కొన్ని లేకపోవడంతో అన్నతో గొడవకు దిగి వారి మధ్య మాటా మాటా పెరిగింది. దీంతో రవీంద్రకుమార్ తమ్ముడిని పువ్వులు కత్తిరించే కత్తితో పీకమీద పొడవగా బలమైన గాయమైంది. వెంటనే అతన్ని పార్వతీపురం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. మృతుడి భార్య ఆశాజ్యోతి బొబ్బిలి మండలంలోని పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తుంది. వారికి ఇద్దరు పిల్లలున్నారు. ఆశాజ్యోతి భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు రాజేష్ దర్యాప్తు చేస్తున్నారు. ఘటన స్థలాన్ని పార్వతీపురం రూరల్ సిఐ రవికుమార్ పరిశీలించారు.

మంత్రులకూ తప్పని ఓటమి

(మొదటిపేజీ తరువాయి)

మధ్య దూరం పెరిగిందన్న విషయం జనాల్లోకి వెళ్లడం కూడా కొంత నష్టం చేకూర్చిందని జనం చెప్పుకుంటున్నారు. ఎన్నికల ప్రచారం వేడెక్కుతున్న సమయంలోనే శ్రీనివాసరావు జెడ్‌పిటిసిగా ప్రాతినిధ్యం వహిస్తున్న మెరకముడిదాం మండలంలో వైసిపి నుంచి టిడిపిలోకి వలసలు పెరిగాయి. అయినా, వాటిని నివారించడంలో ఇటు శ్రీనివాసరావు, అటు బొత్స విఫలమయ్యారు.

రాజన్నదొర తొలిసారిగా ఓటమి

సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్నదొర తొలిసారిగా ఓటమి చవిచూశారు. ఇప్పటి వరకు వరుసగా జరిగిన నాలుగు ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. తొలిసారిగా రెండున్నరేళ్ల క్రితం ఏకంగా డిప్యూటీ సిఎంగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఓడిపోవడం చర్చనీయాంశంగా మారింది. టిడిపి - జనసేన కూటమి సునామీలా దూసుకుపోవడం ఒక కారణమైతే, సుదీర్ఘకాలం పనిచేసినా కొన్ని సమస్యలు యథాతథంగానే ఉండిపోయాయి. గిరిజన సమస్యలను పెద్దగా పరిష్కారం కాలేదు. దీనికి తోడు టిడిపి అభ్యర్థి సంధ్యారాణి వరుసగా మూడు సార్లు ఓటమిపాలవ్వడం వల్ల ఆమెకు సానుభూతి పెరగడం కూడా రాజన్న ఓటమికి ఇంకా కారణమని జనం చర్చించుకుంటున్నారు.

జగన్ ప్రభుత్వంలోని తొలి రెండున్నరేళ్లపాటు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా, డిప్యూటీ సిఎంగా పనిచేసిన కురుపాంలో ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఓటమి పాలయ్యారు. అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్నట్టుగా టిడిపి చేసిన ప్రచారంతో జనంలో వ్యతిరేకత పెరిగింది. దీనికితోడు మంత్రిగా బాధ్యతలు చేపట్టాక పార్టీ నాయకులను కూడా ఖాతారు చేయకపోవడం, సమస్యలపట్ల స్పందించకపోవడం వంటివి కూడా ఓటమికి కారణాలని తెలుస్తోంది.

టిడిపి ఘన విజయం

(మొదటిపేజీ తరువాయి)

విజయం సాధించారు. ఇక్కడ మూడో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గేదెల తిరుపతి నిలిచి 1,918 ఓట్లు సాధించారు. బొబ్బిలి సిట్టింగ్ ఎమ్మెల్యే శంబంగి చినఅప్పల నాయుడుపై టిడిపి అభ్యర్థి ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) 44,648 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మూడో స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి 4,782 ఓట్లు సాధించారు.

రాజాంలో వైసిపి అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్‌పై టిడిపి అభ్యర్థి (మాజీ మంత్రి) కోండ్రు మురళి మోహన్ 20,722 ఆదిఖ్యంతో విజయం సాధించారు. ఆయనకు 94,385 ఓట్లు పడగా, రాజేష్‌కు 73,663 నమోదయ్యాయి. మూడో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి 3,684 ఓట్లు పడ్డాయి.

నెల్లిమర్లలో జనసేన అభ్యర్థి లోకం మాదవి సిట్టింగ్ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుపై 39,829 ఓట్ల తేడాతో గెలిచారు. మన్యం జిల్లా పాలకొండలో వైసిపి అభ్యర్థి విశ్వసరాయ కళావతిపై జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ 13,291 ఓట్ల మెజార్టీతోనూ, కురుపాంలో మాజీ డిప్యూటీ సిఎం పాముల పుష్ప శ్రీనివాణిపై టిడిపి అభ్యర్థి తోయక జగదీశ్వరి 23,500 మెజార్టీతోనూ విజయం ఢంకా మోగించగా, సాలూరులో వైసిపికి చెందిన డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొరపై టిడిపి అభ్యర్థి (మాజీ ఎమ్మెల్సీ) గుమ్మడి సంధ్యారాణి 13,733 ఓట్ల మెజార్టీతోనూ, పార్వతీపురం సిట్టింగ్ ఎమ్మెల్యేపై టిడిపి అభ్యర్థి బోనెల విజయచంద్ర 25,024 ఓట్ల ఆధికతో గెలుపొందారు. కౌంటింగ్‌లో తొలి నుంచీ టిడిపి, జనసేన అభ్యర్థులు ఆధిఖ్యత కనబర్చడంతో ఆయా నియోజకవర్గాలోని వైసిపి అభ్యర్థులు కౌంటింగ్ కేంద్రాల నుంచి వెనుదిరిగారు. టిడిపి, జనసేన అభ్యర్థులు, ఏజెంట్లలో మాత్రం ఫుల్ జోష్ కనిపించింది. కౌంటింగ్, ఫలితాల నేపథ్యంలో మంగళవారం తెల్లవారు నుంచి జనం టీవీలు, పార్టీ కార్యాలయాలకు అతుక్కుపోయారు. విజయనగరంలోని టిడిపి జిల్లా కార్యాలయం (అశోక్ బంగ్లా)లో ఉదయం 10గంటల నుంచే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోలాహలం కనిపించింది. మధ్యాహ్నం 2గంటలకు టిడిపి హవా కనిపించడంతో టిడిపి, జనసేన కుర్రకారు కేరింతల నడుమ రోడ్లపై బైక్‌రైడింగ్, డాన్సులతో ఉత్సాహం కనబర్చారు. విజయనగరం టిడిపి ఎంపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడుకు 7,43,113 ఓట్లు, వైసిపి అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌కు 4,93,762 ఓట్లు పోలయ్యాయి.దీంతో కలిశెట్టి అప్పలనాయుడు 7,43,113 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అరకుపార్లమెంట్ స్థానంలో వైసిపి అభ్యర్థి తనూజ రాణి గెలుపొందారు. ఇక్కడ సిపిఎం అభ్యర్థి పి.అప్పలనర్స 1,23,129ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE, FAMILY COURT, AT: VIZIANAGAARAM
O.S.No. 09 of 2024

Between:
Tamalapakula Nany & Another ...Plaintiffs
AND
The Regional Manager, ICICI BANK Ltd, & Another ...Defendants

To,
D2, Yerra Venkata Laxmi
W/o. Y.Eshwar Rao,
Aged about 48 years, Occ: Household,
R/o. 4-126, Gollalapeta Village,
Sarika, Cheepurupall,
Vizianagaram District-535 004, A,P.

NOTICE

please take notice that the above named plaintiffs have filed the above suit for perpetual Injunction and the Hon'ble Court has pleased to granted ad-interim injunction against the defendants and the defendant No.2 was not serviving any summons or notices upon the address to the defendant No.2 and the Hon'ble Court pleaed to order for publication against the defendant No. 2 is directed to appear before the Hon'ble Court on 18-06-2024 at 10:30 AM either personal or through her counsel, otherswise the matter will be decided as per law

//BY ORDER OF THE COURT//
Sd/-
MOHD HUSSAIN
ADVOCATE
Office at : 6-3-563/26/A, Flat No.7, Somavarapu Heights, Erramanzil, Hyd, Telangana State, - 500 082.
Cell: 73866 51276

కలిశెట్టి అప్పలనాయుడు
విజయనగరం ఎమ్పి



పేరు : కలిశెట్టి అప్పలనాయుడు
తల్లిదండ్రులు : సూరప్పమ్మ, బోడినాయుడు
పుట్టిన తేది : 8.11.1975
విద్యార్హత : బిఎ బిఎల్
స్వస్థలం : వరహ నరసింహపురం, రణస్థలం మండలం శ్రీకాకుళం జిల్లా
వృత్తి : రాజకీయం, వ్యవసాయం, శ్రీసాయి విద్యా సంస్థల నిర్వహణ
సామాజిక తరగతి: తూర్పుకాపు
పార్టీ పదవులు : జిల్లా తెలుగు యువత అధ్యక్షులు (2004-06), పాతపట్నం నియోజకవర్గం బాధ్యతలు (2012-15), రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి (2010-14), అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా బాధ్యతలు. ఉత్తరాంధ్ర టిడిపి నాయకత్వ శిక్షణ శిబిరం డైరెక్టర్‌గా పనిచేశారు.

పూసపాటి అదితిగజపతిరాజు
విజయనగరం ఎమ్మెల్యే



పేరు : పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు
తల్లిదండ్రులు : అశోక్‌గజపతిరాజు, సునీలా గజపతి
పుట్టిన తేది : 24.11.1982
విద్యార్హత : ఎం.ఎ సైకాలజి (ఎయు)
స్వస్థలం : నెంబరు 5 బంగ్లా, కంటోన్మెంట్, విజయనగరం
గత నేపథ్యం : అబుదాబి, చెన్నైలోని మాంటిస్సోరీ స్కూల్లో టీచర్, ట్రస్టీస్‌గా పనిచేశారు. మాన్సాస్ ట్రస్టు సభ్యులుగా 2017 నుంచి 2020 వరకు బాధ్యతలు చేపట్టారు. టిడిపి విజయనగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్నారు.

కొండపల్లి శ్రీనివాస్
గజపతినగరం ఎమ్మెల్యే



పేరు : కొండపల్లి శ్రీనివాస్
పుట్టినతేది : 13.4.1983
స్వస్థలం : గంట్యాడ
విద్యార్హత : ఎంఎస్ కంప్యూటర్ సైన్స్, యుఎస్ఎ
భార్యపేరు : లక్ష్మీసింధు
కుటుంబ నేపథ్యం : కొండపల్లి శ్రీనివాస్‌ది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. తాత కొండపల్లి పైడితల్లి నాయుడు బొబ్బిలి ఎమ్పిగా పనిచేశారు. తండ్రి కొండపల్లి కొండలరావు గంట్యాడ మండలం ఎంపిపిగా పనిచేశారు. 2024 ఎన్నికల్లో శ్రీనివాస్ తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు.

గుమ్మిడి సంధ్యారాణి
సాలూరు ఎమ్మెల్యే



పేరు : గుమ్మడి సంధ్యారాణి
పుట్టిన తేదీ : 1.7.1973
భర్త : జయకుమార్ (సాఫ్ట్‌వేర్ ఇంజినీర్)
పిల్లలు : పృథ్వీ, ప్రణతి
నివాసం : శ్రీరామ్ కాలనీ, సాలూరు పట్టణం
విద్యార్హత : బిఎస్‌సి
రాజకీయ నేపథ్యం : తండ్రి జన్ని ముత్యాలు ఎమ్మెల్యేగా పనిచేశారు. సంధ్యారాణి కాంగ్రెస్ హయాంలో ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ సభ్యులుగా (2007-09), ఐసిడిఎస్ ప్రాంతీయ చైర్‌పర్సన్‌గా, 2015-21 వరకు ఎమ్మెల్సీగా పనిచేశారు. తెలుగు మహిళా జిల్లా అధ్యక్షులుగానూ పనిచేశారు. ప్రస్తుతం టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.

బేబినాయన
బొబ్బిలి ఎమ్మెల్యే



అభ్యర్థి పేరు : ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబినాయన)
పుట్టిన తేదీ : 24.06.1980
స్వస్థలం : బొబ్బిలి
భార్య : శిల్ప
పిల్లలు : శ్వేత
రాజకీయ నేపథ్యం : తాత శ్వేత చలపతి రామకృష్ణ రంగారావు ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, తండ్రి ఆర్‌విజికె రంగారావు ఎమ్పిగా, సోదరుడు సుజయకృష్ణ మంత్రిగా, మూడు సార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. బేబినాయన బొబ్బిలి మున్సిపల్ చైర్మన్‌గా పని చేశారు. టిడిపి బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు.
రాజకీయ అరంగేట్రం : 1999లో బేబినాయన రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పెద్దింటి జగన్మోహన్‌రావు, 2004, 2009, 2014 ఎన్నికల్లో సోదరుడు సుజయకృష్ణ విజయం కోసం పనిచేశారు.

కోళ్ల లలితకుమారి
శృంగవరపుకోట ఎమ్మెల్యే



పేరు : కోళ్ల లలిత కుమారి
కుటుంబం : కోళ్ల అప్పల బాలాజీ రాంప్రసాద్ (భర్త), ఇద్దరు కుమార్తెలు.
విద్యార్హత : ఇంటర్మీడియట్
స్వస్థలం : లక్కవరపుకోట
రాజకీయ నేపథ్యం : 2006 నుంచి 2009 వరకు లక్కవరపుకోట మండలంలోని కాసాపేట నుండి గెలుపొంది ఎంపిపిగా పనిచేశారు. 2009, 2014, 2024.. మొత్తం మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2015 నుంచి 2017 వరకు రెండు పర్యాయాలు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలుగా పనిచేశారు.

లోకం మాధవి
నెల్లిమర్ల ఎమ్మెల్యే



పేరు : లోకం నాగ మాధవి
భర్త : వెంకట నాగేంద్ర వరప్రసాద్
పిల్లలు :
వయస్సు : 55 ఏళ్లు
విద్యార్హత : ఎంఎస్ కంప్యూటర్ సైన్స్, యుఎస్ఎ
గత నేపథ్యం : మిరాకల్ సాఫ్ట్‌వేర్ సంస్థ, విద్యాసంస్థల నిర్వాహకులు. 2019 ఎన్నికల్లో జనసేన నుంచి నెల్లిమర్ల ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేసి ఓటమిచెందారు. 2024 ఎన్నికల్లో రెండో పర్యాయం జనసేన నుంచి పోటీ చేసి విజయం సాధించారు.

బోనెల విజయ్ చంద్ర
పార్వతీపురం ఎమ్మెల్యే



పేరు : బోనెల విజయ్‌చంద్ర
తల్లిదండ్రులు : సువర్ణమ్మ, మార్కు
భార్య : అనూష
పుట్టిన తేదీ : 10.07.1985
విద్యార్హత : బి.టెక్
స్వస్థలం : సూరిబాబునగర్, కైలాసపురం, సాలిగ్రామపురం, విశాఖపట్నం
గత నేపథ్యం : కమ్యూనిటీ అభివృద్ధి, కార్పొరేట్ సామాజిక బాధ్యత, ఎలక్ట్రానిక్ మీడియాలో విస్తృతమైన అనుభవం ఉన్న నాయకుడు బోనెల విజయ్‌చంద్ర. సామాజిక కార్యకర్త, అనుభవజ్ఞుడైన ప్రొఫెషనల్.

కిమిడి కళావెంకటరావు
చీపురుపల్లి ఎమ్మెల్యే



పేరు : కిమిడి కళావెంకటరావు
భార్య : చంద్రమౌళి
తల్లిదండ్రులు : అన్నపూర్ణమ్మ, సూరపనాయుడు
పుట్టిన తేది : 1.7.1952
స్వస్థలం : రేగిడి
కుటుంబ నేపథ్యం : భార్య చంద్రమౌళి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎనిమిది అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెల్లు.
రాజకీయ నేపథ్యం : టిడిపి ఆవిర్భావంతో 1983లో ఆ పార్టీలో చేరారు. ప్రస్తుతం టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులుగా ఉన్నారు. 2015-20 కాలంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు.
చట్టసభల్లో ప్రాతినిధ్యం : 1983, 1985, 1989, 2004, 2014, 2024.. ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1998-2004లో రాజ్యసభ సభ్యులుగా పనిచేశారు. మున్సిపల్, వాణిజ్యపన్నుల, హోం, విద్యుత్తుశాఖ మంత్రిగా, టిటిడి చైర్మన్‌గా విధులు నిర్వర్తించారు.

కోండ్రు మురళీమోహన్
రాజాం ఎమ్మెల్యే



పేరు : కోండ్రు మురళీమోహన్
భార్య : శ్రీలక్ష్మి
వయస్సు : 54 ఏళ్లు
స్వస్థలం : లావేటిపాలెం, లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా
రాజకీయ నేపథ్యం : 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి రాజాం నియోజకవర్గంలో వరుసగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ విప్‌గా, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. టిడిపి రాజాం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్నారు. 2024 ఎన్నికల్లో మూడోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

తోయక జగదీశ్వరి
కురుపాం ఎమ్మెల్యే




పేరు : తోయక జగదీశ్వరి
భర్త : అడ్డాకుల సన్యాసినాయుడు
పుట్టినతేది : 8.7.1983
స్వగ్రామం : తాడికొండ, గుమ్మలక్ష్మీపురం మండలం
విద్యార్హత : బిఎస్‌సి, బిఇడి
కులం : ఎస్‌టి (జాతపు)
కుటుంబ నేపథ్యం : భర్త సన్యాసినాయుడు ఉపాధ్యాయుడు. తాత అడ్డాకుల లక్ష్మునాయుడు ఎమ్మెల్యేగా (1955-67) రెండు సార్లు పనిచేశారు. మామ అడ్డాకుల గుండునాయుడు 1987లో సమితి అధ్యక్షులుగా పనిచేశారు.
రాజకీయ నేపథ్యం : 2006, 2021లో ఎల్విన్‌పేట ఎంపిటిసిగా ఎన్నికయ్యారు. తెలుగు మహిళా మండల అధ్యక్షులు, ఎస్‌టి సెల్ అధ్యక్షులు, అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేశారు.

నిమ్మక జయకృష్ణ
పాలకొండ ఎమ్మెల్యే



పేరు : నిమ్మక జయకృష్ణ
పుట్టినతేదీ : 11.8.1979
తండ్రి : నిమ్మక గోపాలరావు(లేటు) మాజీ ఎమ్మెల్యే
తల్లి : నిమ్మక రమణమ్మ, సర్పంచ్ ఎం.రాజపురం, వీరఘట్టం మండలం
విద్యార్హత : ఎంఎస్‌సి (జాగ్రఫీ), ఒయు, హైదరాబాద్
స్వస్థలం : ఎం.రాజపురం, వీరఘట్టం మండలం
రాజకీయ నేపథ్యం : 2014, 2019లో టిడిపి పాలకొండ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేశారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. 2024లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసి, ఎమ్మెల్యేగా విజయం సాధించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
విజయనగరం-మన్యం
బుధవారం
5 జూన్ 2024



అశోక్ బంగ్లాలో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ఫలితాలను తిలకిస్తున్న కేంద్ర మాజీమంత్రి మంత్రి అశోక్, సుజయ్‌కృష్ణ



బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే బేబినాయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిడిపి కార్యకర్తలు

ఫలితాల వేళ ఇలా..



విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు విజయానందం



కార్యకర్తలతో కలిసి విజయ చిహ్నం చూపిస్తున్న పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్‌చంద్ర



స్ట్రాంగ్‌రూమ్‌ను తెరిపిస్తున్న పార్వతీపురం మన్యం కలెక్టర్ నిశాంత్



కార్యకర్తలతో కలిసి విక్టరీని చూపుతున్న కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



శృంగవరపుకోటలో టిడిపి, జనసేన కార్యకర్తల సంబరాలు



రామభద్రపురంలో సంబరాలు చేసుకుంటున్న టిడిపి శ్రేణులు



అరకు వైసిపి అభ్యర్థి తనూజారాణికి నియామక పత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్



వంగరలో ఓ ఇంట్లో ఎన్నికల ఫలితాలను ఆసక్తిగా గమనిస్తున్న ప్రజలు



ఎరుకలుపాకలు గ్రామంలో కేక్ కట్ చేస్తున్న ఎంపిటిసి పాలవలస గౌరు



భామినిలో టిడిపి, జనసేన కార్యకర్తల విజయోత్సవం



పార్వతీపురం సంబరాలు చేసుకుంటున్న టిడిపి శ్రేణులు





కౌంటింగ్‌లో నిమగ్నమైన సిబ్బంది

బొత్సపై 'కళా' విజయం

- అనూహ్యంగా వచ్చి మంత్రినే ఓడించిన కిమిడి
- హోరాహోరీ పోరులో టిడిపి గెలుపు

ప్రజాశక్తి- చీపురుపల్లి

మార్పు కోరిన చీపురుపల్లి ప్రజలు కూటమి అభ్యర్థి వైపే మొగ్గు చూపారు. చివరి వరకు ఎవరికి దక్కుతుందోనని ఊగిసలాడిన చీపురుపల్లి ఎమ్మెల్యే టిక్కెట్టు అనూహ్య రీతిలో కూటమి అభ్యర్థి కిమిడి కళావెంకటరావుకి దక్కింది. దీంతో కేవలం నలబై రోజులలో తన ప్రత్యర్థి బొత్స సత్యనారాయణపై ఈయన గెలుపొంది సత్తా చాటారు. 2019లో చీపురుపల్లి నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన కిమిడి నాగార్జున ఐదేళ్ల పాటు నియోజకవర్గంలోని కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ గట్టి పునాది వేశారు. అయితే బాజాపా, జనసేనతో పోత్తులోకి వెళ్లిన టిడిపి చీపురుపల్లి నుంచి బొత్సకు ధీటైన అభ్యర్థిని నిలబెట్టాలనే ఉద్దేశ్యంతో గంటా శ్రీనివాసరావు, మీసాల గీత, కిమిడి నాగార్జునలను పరిశీలనకు తీసుకొచ్చింది. అయితే గంటా శ్రీనివాసరావు చీపురుపల్లి నుంచి పోటీ చేయడానికి సముఖత చూపకపోవడంతో కిమిడి కళావెంకటరావుని చీపురుపల్లి నుంచి కూటమి అభ్యర్థిగా టిడిపి రంగంలోకి దించింది. దీంతో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కమిడి నాగార్జున, గద్దే బాబూరావు, కె త్రిమూర్తుల రాజుతో పాటు నాలుగు మండలాల నాయకులను ఏకతాటిపైకి తీసుకొచ్చి తన రాజకీయ చతురంతటినీ ఉపయోగించి ఎన్నికల ప్రచారంలోకి కళావెంకటరావు దిగారు. ప్రచారంలో జనసేన, బిజెపి కార్యకర్తలను, నాయకులను ఎక్కడా అశ్రద్ధ చేయకుండా ప్రచారం చేసే ప్రతీ చోట కలుపుకొని వెళ్లారు. నందమూరి బాలకృష్ణ, నారా చంద్రబాబునాయుడులను చీపురుపల్లి తీసుకు వచ్చి నియోజకవర్గ ప్రజలు విశ్వసించే విధంగా ప్రచారాలు చేసి వైసిపిని గుక్క తిప్పకుండా చేశారు. వినూత్న రీతిలో ప్రచారం చేసి ఓటర్లను తమ వైపు తిప్పుకునేవిదంగా చేశాడు. టిడిపి అధికారంలోనికి వస్తే



ధ్రువపత్రాన్ని అందుకుంటున్న కళా వెంకటరావు

సూపర్ సిక్స్ పథకాలతో పాటు నియోజకవర్గంలోని మూత పడిన ఫ్యాక్టరీలను తెరిపించడం, నూతన కంపెనీలను తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన చేస్తానని కళావెంకటరావు హామీ ఇవ్వడంతో ప్రజలు కూటమి వైపు మొగ్గు చూపారు. తాను సీనియర్ నాయకుడునని గతంలో పలు మంత్రి పదవులతోపాటు, వివిధ హోదాలలో పని చేసిన అనుభవం ఉందని ప్రజలను మెప్పించారు. తనను చీపురుపల్లి నుంచి గెలిపిస్తే మంత్రి పదవి వస్తుందని తద్వారా చీపురుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని కళావెంకటరావు చేసిన ప్రచారం బాగా కలిసొచ్చింది. ఇది కాకుండా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను కూడా ప్రజల్లోనికి కళావెంకటరావు లోతుగా తీసుకు వెళ్లి ప్రజలు తమ వైపు మొగ్గు చూపే విధంగా ప్రచారం నిర్వహించి గెలుపొందారు.

11,971 ఓట్ల మెజార్టీతో విజయం

ఇది ఇలా ఉండగా చీపురుపల్లి నియోజకవర్గంలో 2,05,484 మంది ఓటర్లుండగా 1,71,533 మంది ఓటర్లు తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. వైసిపి అభ్యర్థి బొత్స సత్యనారాయణకు 76,254 ఓట్లు రాగా కూటమి అభ్యర్థి కిమిడి కళావెంకటరావుకి 88,225 ఓట్లు వచ్చాయి. బొత్స సత్యనారాయణపై కూటమి అభ్యర్థి కిమిడి కళావెంకటరావు 11,971 ఓట్లు మెజారిటీ సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి జమ్ము ఆదినారాయణకు 4087 ఓట్లు పోలవ్వగా, నోటాకు 2855 ఓట్లు పోలయ్యాయి.

చతికల బడ్డ మంత్రి బొత్స

2004, 2009, 2019లలో జరిగిన ఎన్నికలలో సునాయాసంగా గెలిచిన బొత్సకు తాజాగా జరిగిన ఎన్నికలలో గట్టి ఎదురు దెబ్బే తగిలింది. చీపురుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు తమని గెలిపిస్తాయని ధైర్యంగా చెప్పిన బొత్సకు చీపురుపల్లి ప్రజలు గట్టి దెబ్బ కొట్టారు. కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు ఏ రౌండులోనూ బొత్స పై చేయి సాధించలేదు. తనకు ఆయువు పట్టుగా ఉన్న మెరక ముడిదాం మండలంలో 2019 ఎన్నికలలో 8,888 ఓట్లు మెజారిటీ సాధించిన బొత్స ఈ దఫా జరిగిన ఎన్నికలో 848 ఓట్లుతో వెనుకబడ్డారు. 2019లో జరిగిన ఎన్నికలలో 26 వేలకు పైగా ఓట్లు మెజారిటీని సాధించిన బొత్స ఈ దఫా ఎన్నికలలో సమీప ప్రత్యర్థి కిమిడి కళావెంకటరావుపై ఘోర ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. రౌండ్లు వారీగా చూసుకుంటే అన్ని రౌండ్లలోనూ కళా వెంకటరావు ఆధిక్యత సాధిస్తూ వచ్చారు. మొదటి రౌండుకు 464, రెండవ రౌండు 601, మూడవ రౌండు 920, నాల్గవ రౌండు 888, ఐదవ రౌండు 868, ఆరవ రౌండు 1869, ఏడవ రౌండు 2,463, ఎనిమిదవ రౌండు 3,711, తొమ్మిదవ రౌండు 4,277, 11వ రౌండు 7042, 12వ రౌండు 7347, 13వ రౌండు 8551, 15వ రౌండు 9916, 16వ రౌండు 9711, 17వ రౌండు 10,252, 18వ రౌండు 11,545, 19, 20 రౌండ్లు 11,527 ఓట్లు కళాకు వచ్చాయి.

మెరకముడిదాంలో టిడిపిదే పైచేయి

ప్రజాశక్తి- మెరకముడిదాం

ఈ సార్వత్రిక ఎన్నికల్లో మండలంలోని టిడిపికి మెజార్టీ వచ్చింది. మంగళవారం విడుదలైన సార్వత్రిక ఫలితాల్లో మెరక ముడిదాం మండలం నుంచి చీపురుపల్లి టిడిపి అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు 716 మెజార్టీ సాధించారు. మండలంలో కొన్ని పంచాయతీలలో మాత్రమే వైసిపి మెజారిటీ చూపించిగా, మెజారిటీ పంచాయతీల్లో టిడిపి ఆదిక్యాన్ని చూపించింది. 2019 ఎన్నికల్లో ఈ మండలం నుంచి వైసిపి తరుపున బరిలోకి దిగిన బొత్స సత్యనారాయణకు 8888 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఈ ఎన్నికల్లో ఆ మెజార్టీ అంతా పోయి టిడిపికి మెజార్టీ రావడంతో చర్చనీయాంశమైంది. బొత్సకు అడ్డాగా ఉండే ఈ మండలంలో ఎన్నికలు ముందు వైసిపి నాయకులలో గ్రూప్‌లు, వర్గ విభేదాలు ఎక్కువవడం, మండలానికి చెందిన మాజీ ఎంపిపి కోట్ల మోతిలాల్ నాయుడు, గర్భాంకు చెందిన మాజీ ఎంపిపి తాడ్డి కృష్ణారావు కుమారుడు తాడ్డి చంద్రశేఖర్, మరి కొంత మంది టిడిపిలోకి జంప్ అవ్వటంతో టిడిపికి కలిసొచ్చింది. టిడిపి శ్రేణులు అందరూ ఐకమత్యంతో పనిచేయడం కూడా విజయానికి ఉపయోగపడిందని అంచనా వేస్తున్నారు. కళా వెంకటరావు గెలుపుతో మండలంలో టిడిపి శ్రేణులు బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

మూడు దశాబ్దాల తర్వాత టిడిపి జెండా

ప్రజాశక్తి - కురుపాం

కురుపాంలో కాంగ్రెస్‌కే పట్టుగా ఉండే ఈ నియోజకవర్గంలో 1994లో అప్పటి నాగూరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా ఉన్న నిమ్మక జయరాజు గెలుపొందారు. అనంతరం కాంగ్రెస్ జెండా ఎగురుతూ అనంతరం వైసిపి వచ్చిన తర్వాత వైసీపీ జెండా కురుపాంలో ఎగరవేశారు. 30 ఏళ్ల తర్వాత 2024 జరిగిన ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేయడం టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ గెలుపునకు పూర్తి బాధ్యతలు వహించిన వైరిచర్ల వీరేష్‌దేవ్ తన సాయి శక్తుల గెలుపునకు కృషి చేశారు. నియోజకవర్గంలో గల ఐదు మండలాల నాయకులను ఒక తాటిపైకి తీసుకొచ్చి జగదీశ్వరి గెలుపునకు సర్వశక్తులకు కృషి చేశారు. జగదీశ్వరి గెలుపుతో కురుపాం కోటలో వీరేశ్‌దేవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు.

మైదాన ప్రాంత ఓట్లతోనే గెలుపు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

ఈసారి ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరి మైదాన ప్రాంత ఓట్లతోనే విజయం సాధించారు. గతం నుంచి గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఏజెన్సీ మండలాల ఓట్లపై ఆధారపడి గెలుపొందిన వారే ఇప్పటి వరకు ఉన్నారు. అయితే ఈసారి ఎన్నికల్లో అందుకు భిన్నంగా మైదాన ప్రాంత ఓట్లు టిడిపికి అనుకూలంగా మారాయి. జియమ్మవలస మండలం నుంచి 6,720 ఓట్లు మెజార్టీ రాగా, గుమ్మలక్ష్మీపురం నుంచి 2300, కురుపాం మండలం నుంచి 2800 ఓట్లు, గరుగుబిల్లి 3926, కొమరాడ 6008 మెజార్టీ వచ్చింది. మైదాన ప్రాంత ఓటర్లు కురుపాం నియోజకవర్గంలో మార్పు కోరారనేది స్పష్టమైంది.

వీరఘట్టంలో వర్షం

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలో మంగళవారం వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విపరీతమైన ఎండ తీవ్రత తట్టుకోలేక అల్లాడిపోతున్న తరుణంలో ఒక్కసారిగా నల్లటి మబ్బులు ఏర్పడి భయంకరమైన ఉరుములు, మెరుపులతో వర్షం కురవడంతో ప్రజలు తీవ్ర భయమందోళనకు గురయ్యారు.

పాచిపెంటలో పోలీసుల పహారా

ప్రజాశక్తి - పాచిపెంట

మండల కేంద్రమైన పాచిపెంట ప్రధాని కూడలిలో పోలీసులు, ఎన్నికలు కౌంటింగ్ అవుతున్న సందర్భంగా ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పహారా కాస్తున్నారు. ప్రజల శాంతిభద్రతులకు విఘాతం కలగకుండా పోలీసులు ముందు జాగ్రత్తగా హెచ్చరికలు జారీ చేశారు. పాచిపెంట ముఖ ద్వారం నుండి బిసి కాలనీ వరకు, అలాగే పలు వీధుల్లో పోలీసులు గస్తీకాస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అధిక సంఖ్యలో ప్రజలు గుమికూడి ఉండకుండా చెదరగొట్టారు. ప్రధాన కేంద్రంలోనూ, బజారు సెంటర్లోనూ వ్యాపారి కూడళ్ల వద్ద పోలీసులు కాపలా కాస్తున్నారు. ఎస్సై నారాయణ రావు ఆధ్వర్యంలో పాచిపెంటతో పటు మండలంలోని పలు గ్రామాల్లో పోలీసులు పలు హెచ్చరికలు జారీ చేస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పర్యవేక్షిస్తున్నారు.

కొండపల్లి శ్రీనివాస్ ఘన విజయం

ప్రజాశక్తి-గజపతినగరం రూరల్

గజపతినగరం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఘన విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్యను ప్రజలు తిరస్కరించి, తొలిసారి బరిలో నిలిచిన శ్రీనివాస్‌కు బ్రహ్మరథం పట్టారు. అప్పలనర్సయ్యపై 25,301 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

ఒక రౌండ్ మినహా మిగతా 18 రౌండ్లలోనూ టిడిపి జనసేన కూటమి అభ్యర్థి శ్రీనివాసే మెజారిటీ కనబరిచారు. యువకుడైన శ్రీనివాస్ ప్రజలకు సేవ చేస్తారనే నమ్మకంతో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు. నియోజకవర్గంలో 2లక్షల 5వేల 472 ఓట్లకు 1,77,612 ఓట్లు పోలయ్యాయి. 19రౌండ్లలోను టిడిపి అభ్యర్థి శ్రీనివాస్ ఆధిక్యత కనబరచగా ఒక రౌండ్‌లో మాత్రమే వైసిపి అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్య ఆధిక్యతను కనబరిచారు. 19 రౌండ్లు పూర్తయ్యేసరికి కొండపల్లి శ్రీనివాస్‌కు 98, 051ఓట్లు పోలవ్వగా, వైసిపి అభ్యర్థి అప్పలనర్సయ్యకు 72,750ఓట్లు వచ్చాయి. దీంతో శ్రీనివాస్ 25,301 ఓట్లు మెజారిటీతో విజయం సాధించి రికార్డు సృష్టించారు. కాంగ్రెస్ అభ్యర్థి డోల శ్రీనివాస్‌కు 1315 ఓట్లు, నోటాకు 3729 ఓట్లు పోలయ్యాయి. గజపతినగరం, మరుపల్లి, వెంకటాపురం, పురిటిపెంట, బొండపల్లి, దేవుపల్లి, పెదమానాపురం వంటి పెద్ద గ్రామాల్లో టిడిపి మెజార్టీ సాధించింది. నియోజకవర్గం మొత్తంగా 20గ్రామాల్లో మాత్రమే వైసిపి అభ్యర్థి అప్పలనర్సయ్య స్వల్ప మెజార్టీ సాధించగలగారు. మిగతా అన్ని గ్రామాల్లోనూ టిడిపిదే ఆదిక్యత కనిపించింది.

అవినీతి, అక్రమాలే బొత్స ఓటమికి కారణమా?

నియోజకవర్గంలో రెండుసార్లు 2009, 2019లో ఎమ్మెల్యేగా గెలుపొందిన అప్పలనర్సయ్య 2014లో ఓటమి చెందారు. నిన్నటివరకు ఎమ్మెల్యేగా ఉన్న ఆయన నియోజకవర్గంలో భూ దందాలు, అక్రమాలకు పాల్పడినట్లు పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. తొలినుంచి ఆయనను భూకబ్జాలు,అవినీతి ఆరోపణలు వెంటాడాయి. గజపతినగరం మండలంలో ఆయన వందలాది ఎకరాల భూములను బినామీల పేరున కొనుగోలు చేయడం, రైతులకు డబ్బులు చెల్లించకపోవడం, గూనాం గ్రామంలో కూడా భూములు కొనుగోలు చేసి బాధితులకు డబ్బులు చెల్లించలేదన్న ఆరోపణలు వచ్చాయి. మరోవైపు లింగాలవలస, లోగిశ గ్రామాల్లో పెద్దఎత్తున ఇసుక దందా సాగింది. తద్వారా లక్షలాది రూపాయలు ఎమ్మెల్యే వెనుకేసుకున్నారని ప్రచారం జరిగింది. ఇవన్నీ ఆయన ఓటమికి కారణాలుగా కనిపిస్తున్నాయి.

బొత్స అప్పలనర్సయ్య ఘోర పరాజయం



విజయ చిహ్నాన్ని చూపిస్తున్న కొండపల్లి శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు

రాజాంలో కోండ్రు విజయం

- ప్రతి రౌండ్‌లోనూ టిడిపి ముందంజే
- 20,722 ఓట్లు మెజార్టీతో మురళికి పట్టం

ప్రజాశక్తి- రేగిడి

రాజాం నియోజకవర్గంలో నాలుగు మండలాల ఓటర్లు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళికే పట్టం కట్టారు. టిడిపి తరపున కోండ్రు మురళి, వైసిపి తరపున తలే రాజేష్, కాంగ్రెస్ తరపున కంబాల రాజవర్ధన్, మరో ఏడుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీ చేశారు. టిడిపి, వైసిపి మధ్య పోటీ నెలకొంది. 287 పోలింగ్ కేంద్రాల్లో 14 రౌండ్లు ఎన్నికల అధికారులు నిర్ణయించారు. టిడిపి కూటమికి 94,385 ఓట్లు రాగా, వైసిపికి 73,663 ఓట్లు వచ్చాయి. కూటమి అభ్యర్థి కోండ్రు మురళికి సమీప వైసిపి అభ్యర్థి తలే రాజేష్ కంటే 20,722 ఓట్లు మెజార్టీ వచ్చింది. మూడో స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి కంబాల రాజవర్ధన్‌కు 3684 ఓట్లు పోలవ్వగా,



ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న కోండ్రు మురళీ మోహన్

నోటాకు 2536 ఓట్లు పడ్డాయి. రేగిడి, సంతకవిటి, వంగర, రాజాం మండలాల్లో ప్రతి రౌండ్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండ్రు మురళీ ఆదిక్యం కనిపించింది. కాంగ్రెస్, ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థులు డిపాజిట్‌లు గల్లంతయ్యాయి.

గత అనుభవమే పనిచేసింది

గతంలో రాజాం నియోజకవర్గంలో కోండ్రు మురళీమోహన్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వైద్య శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ రోజుల్లో తాగునీరు, సాగునీరు, రహదారి నిర్మాణాలు, విద్య, వైద్యం వంటి సంక్షేమ అభివృద్ధి పథకాలు ఈ నియోజకవ ర్గానికి అందించడం ఒక ఎత్తయితే, ఎలాగైనా గెలవాలని పట్టుదలతో గ్రామ గ్రామాన తిరిగి తన సత్తా చాటారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఉపయోగించుకుని విజయం సాధించారు.

రాజాంలో టిడిపి సంబరాలు

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళి ప్రతి రౌండ్‌లోను మెజార్టీ సాధించి చివరికి విజయం సాధించడంతో పలు మండల కేంద్రాలు, గ్రామాల్లో టిడిపి, జనసేన కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేసుకున్నారు.

జగదీశ్వరికే కురుపాం కిరీటం

- 23,500 ఓట్లు మెజారిటీతో విజయం
- మూడో స్థానంలో సిపిఎం అభ్యర్థి రమణ

ప్రజాశక్తి - కురుపాం

టిడిపి అభ్యర్థి తోయక జగదీశ్వరికి కురుపాం నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఓట్లు లెక్కింపులో 20 రౌండ్లలో అన్ని రౌండ్లలోనూ జగదీశ్వరి మెజారిటీ కనబరిచారు. నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించినప్పటి నుంచి నిత్యం ప్రజలకు అందుబాటు లో ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ గిరిజన బిడ్డగా ఆశీర్వదించమని కోరగా ప్రజలు అండగా ఉండి ఓట్లు వేసి గెలిపించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు గూర్చి నినాదాన్ని తెరపైకి వైసిపి తెచ్చినప్పటికీ అవేవీ పట్టకుండా జగదీశ్వరికే ప్రజలు పట్టం కట్టి ఓట్లు వేసి గెలిపించినట్లు ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థం అవుతుంది.

20 రౌండ్‌లోనూ టిడిపి ఆధిపత్యం

కురుపాం నియోజకవర్గంలో లక్షా 94 వేలు 114 ఓట్లు ఉండగా 1,55,595 ఓట్లు పోలయ్యాయి. 20 రౌండ్లలో ఓట్లు లెక్కింపు చేయగా అన్ని రౌండర్లనూ టిడిపి అభ్యర్థి జగదీశ్వరి ఆధిక్యతను కనబరిచారు. 20 రౌండ్లు పూర్తి అయ్యేసరికి జగదీశ్వరికి 83,855 ఓట్లు రాగా, పుష్ప శ్రీవాణికి 59,855 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి పుష్ప శ్రీవాణిపై టిడిపి అభ్యర్థి జగదీశ్వరి 23,500 ఓట్లు మెజారిటీతో విజయం సాధించి రికార్డు సష్టించారు. సిపిఎం అభ్యర్థి ఎం.రమణ 3923 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు.



టిడిపి అభ్యర్థి జగదీశ్వరికి ఎన్నిక పత్రాన్ని అందజేస్తున్న ఆర్ఓ వివి రమణ

అన్నీ అనుకూలించి .. పాలకొండ ఎమ్మెల్యే పీఠమెక్కి..



జనసేన అభ్యర్థి జయకృష్ణకు ఎన్నిక పత్రాన్ని అందజేస్తున్న ఆర్ఓ బన్సాల్

ప్రజాశక్తి-పాలకొండ

మొదటినుండి పాలకొండ ఎమ్మెల్యే పీఠంపై గట్టి పోటీ ఇచ్చిన జనసేన అభ్యర్థి నిమ్మక జయకష్ణ భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించారు. జనసేన అభ్యర్థి జయకృష్ణకు 78,351ఓట్లు రాగా, వైసిపి అభ్యర్థి వి.కళావతికి 61,115 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి సవర చంటికి 1918కి ఓట్లు రాగా, నోటాకు 4,248 ఓట్లు వచ్చాయి. 13,299 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. జనసేన టికెట్ పాలకొండకు కేటాయించడంతో అప్పటి నుంచి తనదైన శైలిలో ప్రచారం చేపట్టారు. ఇప్పటికే గత రెండు ఎన్నికల్లో ఓటమి చవిచూసిన జయకృష్ణపై సానుభూతి పవనాలు కూడా వీయడంతో ఆయన గెలుపునకు దోహదపడింది. అలాగే నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ అభిమానగణం భారీ స్థాయిలో ఉండడంతో ఆయన గెలుపు నల్లేరుపై నడక అయ్యింది. టిడిపికి కూడా ఈ నియోజకవర్గంలో ఉన్న పట్టు ఈయన గెలుపునకు దోహదం చేసిందనే చెప్పవచ్చు. సీతంపేట, భామిని మండలాల్లో ఓటర్లను భారీగా ఆకర్షించుకోవడంతో ఆయన గెలుపు సులువైంది. అదే విధంగా పాలకొండ నగరపంచాయితీ, వీరఘట్టం మండలం కూడా జనసేన అభ్యర్థి జయకృష్ణకే ఓటర్లు జై కొట్టారు. ప్రభుత్వ పాలనపై వ్యతిరేకతతో పాటు, మాజీ ఎమ్మెల్యే కళావతిపై వ్యతిరేకత కూడా ఎక్కువగా ఉందని కనిపిస్తుంది. కళావతి వ్యవహారశైలిపై ప్రజల్లో వ్యతిరేకం ముందు నుండి ఉంది. అదే విధంగా ఈ ప్రాంతంలో వైసీపీ కీలక నేతగా ఉన్న పాలవలస విక్రాంత్‌పై కూడా వ్యతిరేక పవనాలు వీచాయి. ఆయన సొంత మండలమైన వీరఘట్టం, ఆయన నివాసం ఉంటున్న పాలకొండ పట్టణంలో కూడా విక్రాంత్ ప్రభావం చూపించలేకపోయారు. అదేవిధంగా పాలకొండ నగరపంచాయితీలో అధికార పార్టీ కౌన్సిలర్లు 17మంది ఉన్నా హడావిడి, భూ ఆక్రమణలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కట్టడి చేయకపోవడంతో పట్టణ ఓటర్లు జీర్ణించుకోలేక జనసేనకు పట్టం కట్టారని చెప్పవచ్చు.

సంధ్యా'రాణి'కే పట్టాభిషేకం

20ఏళ్ల తర్వాత టిడిపి చారిత్రక విజయం

13,733 ఓట్ల ఆధిక్యతతో 'గుమ్మిడి' గెలుపు

ప్రజాశక్తి - సాలూరు

నియోజకవర్గంలో రెండు దశాబ్దాల తర్వాత టిడిపి జెండా ఎగిరింది. వరుసగా నాలుగు అపజయాల అనంతరం ఆ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. రెండుసార్లు ఎమ్మెల్యే గా, ఒకసారి ఎంపీగా పోటీ చేసి ఓటమి పొందిన గుమ్మడి సంధ్యారాణి ఈసారి ఎన్నికల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి విజయం సాధించారు. సంధ్యారాణికి 78,872 ఓట్లు కాగా, వైసిపి అభ్యర్థి రాజన్నదొరకు 65,814 ఓట్లు వచ్చాయి. మూడోస్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి పుష్పారావుకు 2225 ఓట్లు వచ్చాయి. నోటాకు 5,735 ఓట్లు వచ్చాయి. 13,733 ఓట్ల మెజార్టీతో సంధ్యారాణి విజయం సాఇధించారు. సొంతపార్టీలో నాయకులతో తలనొప్పి వున్నా దాన్ని అధిగమిస్తూ విజయబావుటా ఎగురవేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కనిపించిన ప్రభుత్వ వ్యతిరేకత, టిడిపి అభ్యర్థి సంధ్యారాణికి కలిసొచ్చిన సానుభూతి పవనాలు ఆమె గెలుపునకు దారితీసినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన రాజన్నదొరపై కూడా వైసిపి నాయకులు, కార్యకర్తల్లో గూడుకట్టుకున్న అసంతృప్తి కూడా ఆమెను విజయం వైపు నడిపించింది. ప్రధానంగా పట్టణ ఓటర్లు ఆమెకు అండగా నిలబడడంతో గెలుపు సునాయాసమైందని చెప్పొచ్చు. పట్టణంలో టిడిపి చరిత్రలో ఎన్నడూ రాని ఆధిక్యత ఆపార్టీకి దక్కింది. వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా రాజన్నదొరను గెలిపించారని, తనకో ఛాన్స్ ఇవ్వాలని ప్రాధేయపడుతూ టిడిపి అభ్యర్థి సంధ్యారాణి కోరడం పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో మొదటి, రెండు, మూడు రౌండ్లు వరకూ వైసిపి అభ్యర్థి రాజన్నదొర స్వల్ప ఆధిక్యతతో నిలిచారు. అంటే సాలూరు మండలంతో మొదలైన లెక్కింపులో వైసిపికి సుమారు 2800 ఓట్లు ఆధిక్యం లభించింది. ఆ తర్వాత నుంచి పట్టణ ఓట్ల లెక్కింపుతో టిడిపి అభ్యర్థి సంధ్యారాణి అనూహ్య రీతిలో ఆధిక్యత నిలుపుకుంటూ దూసుకొచ్చారు. పట్టణంలోనే ఆమె సుమారు 10వేల పైచిలుకు ఆధిక్యత రావడంతో విజయం ఆమెనే వరించింది. పాచిపెంట, మెంటాడ మండలాల్లోనూ ఆధిక్యత రావడం టిడిపికి అనుకూల పరిణామంగా చెప్పవచ్చు. అన్నింటి కంటే మించిన ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే వైసిపికి గట్టి పట్టు ఉన్న మక్కువ మండలంలో టిడిపికి వెయ్యి ఓట్లు ఆధిక్యం సాధించడం ఊహకందని పరిణామంగా చెప్పొచ్చు. మక్కువ మండలంలో వైసిపి అభ్యర్థి రాజన్నదొరకు ఐదువేల పైనే ఆధిక్యత వస్తుందన్న ఆశలు ఆవిరయ్యాయి. మొత్తం 18రౌండ్లలో తొలి మూడు రౌండ్లలో తప్ప మిగిలిన అన్ని రౌండ్‌ల్లోనూ వైసిపి వెనుకబడి ఉంది. నియోజకవర్గంలో ఒక్క సాలూరు మండలం తప్ప మిగిలిన అన్ని మండలాలు, పట్టణంలో సంధ్యారాణి ఆధిక్యత నిలుపుకున్నారు.



టిడిపి అభ్యర్థి సంధ్యారాణికి ఎన్నిక పత్రాన్ని అందజేస్తున్న ఆర్ఓ విష్ణుచరణ్

మక్కువ :ఎన్నికల ఫలితాలు ఈసారి తెలుగుదేశానికి మక్కువ చూపాయి. మండలంలో ఎప్పుడు వైసిపి వేలాది ఓట్లు మెజారిటీలో ఉంటూ విజయానికి సహాయపడుతూ మక్కువ ప్రజలు రాజన్నదొరను గెలిపిస్తూ వచ్చారు. ఈసారి ఆ వేలాది మెజారిటీని తగ్గిస్తూ 292 ఓట్ల ఆధిత్యాన్ని టిడిపి అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణికి మండల ప్రజలు తెచ్చిపెట్టారు. మండల కేంద్రం మక్కువ విషయానికి వస్తే ఎప్పుడు 1800 ఓట్ల ఆధిక్యంలో ఉండే వైసిపి ఈసారి ఆధిపత్యాన్ని తొలగిస్తూ 412ఓట్లను టిడిపి అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణికి మక్కువ పంచాయితీ ప్రజలు ఆధిక్యత అందించారు. మూడు సార్లు ఓటమి పాలైన సంధ్యారాణికి ఈ విజయం మండల ప్రజలు కానుకగా అందించారని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జగదీశ్వరి గెలుపుతో కోలాహలం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

కురుపాం ఎమ్మెల్యే ఉమ్మడి కూటమి అభ్యర్థి తోయక జగదీశ్వరి గెలుపుతో గుమ్మ లక్ష్మీపురంలో ఆమె ఇంటి వద్ద మంగళవారం సందడి వాతావరణం నెలకొంది. ఉదయం 8 గంటల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వరి, నాయకులు టీవీల వద్ద అతుక్కుపోయి ప్రతిక్షణం కౌంటింగ్ రిజల్ట్‌ను ఎంతో ఆసక్తిగా తిలకించారు. క్షణక్షణం ఉత్కంఠ భరితంగా వచ్చిన ఫలితాలతో జగదీశ్వరి విజయం సాధించడంతో నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి తొలిసారిగా గిరిజన మహిళ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆనందానికి అవధుల్లేకుండా పోయింది.

రాష్ట్ర చరిత్రలో ఘన విజయం : భూదేవి

ప్రజాశక్తి - సీతంపేట

రాష్ట్ర చరిత్రలో అతి పెద్ద విజయమని ఇందుకు కారణమైన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుకు, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెనాయుడుకు పాలకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి అభినందనలు తెలిపారు. ఇంత పెద్ద విజయానికి సహకరించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి అవినీతి పాలనకు విసిగిపోయి చరిత్రకు పట్టం కట్టారన్నారు. నియోజకవర్గంలో టిడిపి శ్రేణులు అహర్నిశలూ కృషి చేసి జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణకు విజయం అందించారన్నారు. కూటమికి విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు, టిడిపి మండల కన్వీనర్లకు, మండల, యూనిట్, క్లస్టర్, బూత్ లెవెల్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

విజయ్‌చంద్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

టిడిపి అభ్యర్థిగా రికార్డ్ మెజార్టీతో గెలుపొందిన బోనెల విజయచంద్ర ఎన్నికల అధికారుల నుంచి గెలిచినట్లుగా ధ్రువీకరణ పత్రం పొందిన తరువాత కౌంటింగ్ కేంద్రం నుండి బయటకు రాగానే, ఆయకు పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు పూలమాలలు వేసి అక్కడే కేక్ కట్ చేసి అభిమానులంతా పంచుకున్నారు. విజయచంద్ర భారీ మెజారిటీ తో గెలవడం పట్ల టిడిపి అభిమానులు సంతోషిస్తున్నారు.

విజయోత్సవ సంబరాలు

సీతానగరం : మండలంలోని 2024 సార్వత్రిక ఎన్నికలు ఓట్ల లెక్కింపు పురస్కరించుకొని టిడిపి అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర విజయం సాధించడంతో గ్రామాల్లోని, కార్యకర్తలు, అభిమానులు, ఆనంద ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజకీయ నాయకులు, కార్యకర్తలు అంటున్నారు.

బలిజిపేట: మండలంలోని టిడిపి కార్యకర్తలు, నాయకులు విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. పార్వతీ పురం నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బోనుల విజయ్ చంద్ర 23650 ఓట్ల మెజార్టీతో నియోజకవర్గ స్థాయిలో నూమండలంలో సుమారు 5500 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంపై సర్వత్రా టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పలు గ్రామాల్లో స్వీట్లు మిఠాయిలు తినిపించుకుని విజయోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

టిడిపి వైపే పట్టణ ఓటర్ల మొగ్గు

పార్వతీపురం టౌన్ : గత నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పార్వతీపురం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన బోనెల విజయచందర్‌కు పట్టణ ప్రజలు పట్టం కట్టారు. పట్టణంలో40,192 మంది ఓటర్లు ఉండగా, టిడిపికి 19028 ఓట్లు రాగా, వైసిపికి 8,933కు ఓట్లు వచ్చాయి. దీంతో టిడిపికి 10,095 మెజార్టీ వచ్చింది.

జయకృష్ణకు నీరాజనం

ప్రజాశక్తి - వీరఘట్టం


ఎన్నికల ఫలితాలు వెలువడడంతో ఉమ్మడి కూటమి బలపర్చిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణ విజయం సాధించడంతో నియోజకవర్గ ప్రజలు నీరాజనం పట్టారు. వీరఘట్టంలోని జన వీధికి చెందిన మహిళలు హారతితో స్వాగతం పలికారు. తెలగ వీధిలో జయకృష్ణకు ఘనస్వాగతం పలికారు.

సీతంపేట :మండలంలో టిడిపి, జనసేన కార్యకర్తలు సంబరాల్లో తేలిములుగుతున్నారు. ఎన్నడూ లేనివిధంగా కూటమికి భారీ మెజార్టీ రావడంతో టిడిపి మండల అధ్యక్షులు సవర తోట మొకలింగం, జనసేన కార్యకర్తలు ప్రభుకుమార్ పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు.

భామిని: పాలకొండ నియోజకవర్గ జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ గెలుపుతో స్థానిక అంబేద్కర్ కూడలిలో టిడిపి, జనసేన కార్యకర్తలు బాణాసంచా కాల్చుతూ సందడి చేశారు. పాలకొండ నియోజకవర్గం నుంచి మూడు సార్లు పోటీ చేసి, రెండు సార్లు ఓటమి పాలై మూడోసారి గెలుపొందారు. ఈ సందర్భంగా భామిని టిడిపి సీనియర్ నాయకులు బిడ్డికి ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు రవి నాయుడు, ప్రధాన కార్యదర్శి మేదోబోయిన జగదీశ్వరావు అభినందనలు తెలిపారు.

అదితి అఖండ విజయం

కోలగట్లపై 60,609 ఓట్ల భారీ మెజార్టీ


రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువపత్రం అందుకుంటున్న అదితి విజయలక్ష్మి గజపతిరాజు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్/కోట

విజయనగరం అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు ఘన విజయం సాధించారు. వైసిపి అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిపై 60,609 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. విజయనగరం నియోజకవర్గంలో మొత్తం 1,84,787ఓట్లు పోలవ్వగా, అదితి విజయలక్ష్మి గజపతి రాజుకు 1,21,241 ఓట్లు, వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామికి 60,632 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి మీసాల గీతకు 2054 ఓట్లు వచ్చాయి. టిడిపికి ఇంతటి భారీ విజయం రావడం విజయనగరం నియోజకవర్గం ఏర్పడిన తర్వాత ఇదే తొలిసారి.

1983లో అశోక్ గజపతిరాజుకు కాంగ్రెస్ అభ్యర్థిపై 40,392 మెజార్టీ వచ్చింది. తండ్రి పేరు మీద ఉన్న మెజార్టీ రికార్డును అదితి విజయలక్ష్మి అధిగమించారు. విజయనగరం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల చరిత్రలో ఇన్ని వేల ఓట్లు తేడాతో గెలిచిన మొదటి ఎమ్మెల్యేగా అదితి విజయలక్ష్మి రికార్డు సాధించారు.

19 రౌండ్లలోనూ టిడిపిదే ఆదిక్యత

అసెంబ్లీ ఎన్నికలు ఓటింగ్ లెక్కింపు ప్రక్రియ మొత్తం 19 రౌండ్లలో జరిగింది. ఉదయం తొలి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు టిడిపి ఆధిపత్యం కొనసాగిస్తూ వచ్చింది. మొదటి రౌండ్ లో 2776, రెండో రౌండ్ లో 3705, మూడో రౌండ్ లో 3728, నాల్గో రౌండ్ లో 1830, ఐదో రౌండ్ లో 3484, ఆరో రౌండ్ లో 1996, ఏడో రౌండ్ లో 2357, ఎనిమిది రౌండ్ లో 3032, తొమ్మిదవ రౌండ్ లో 4639, పదో రౌండ్ లో 3115, 11 వ రౌండ్ లో 3769, 12వ రౌండ్లో 4302, 13వ రౌండ్లో 2399, 14వ రౌండ్లో 2816, 15వ రౌండ్లో 3615, 16వ రౌండ్లో 3251, 17వ రౌండ్లో 1990, 18వ రౌండ్లో 3565, 19వ రౌండ్లో 1762 ఆధిక్యత చూపించి ఎక్కడా పోటీ లేకుండా తిరుగులేదు అనిపించేలా అదితి విజయలక్ష్మి విజయం సాధించారు. ప్రత్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి కి వచ్చిన ఓట్లతో సమానంగా మెజారిటీ ఓట్లు సాధించారు. మాజీ ఎమ్మెల్యే మీసాల గీత 2054 ఓట్లతో మూడో స్థానంలో నిలవగా,కాంగ్రెస్ అభ్యర్థి సుంకరి సతీష్ కుమార్ 1527 ఓట్లతో నాలుగో స్థానంలో నిలిచారు. నోటాకు 1365ఓట్లు వచ్చాయి.

విజయచంద్ర జయ కేతనం

అంచనాల కందని మెజారిటీతో గెలుపు


రిటర్నింగ్ అధికారి నుంచి ఎన్నికైన ధ్రువపత్రం అందుకుంటున్న టిడిపి ఎమ్మెల్యే విజయచంద్ర

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

పార్వతీపురం శాసనసభ నియోజకవర్గం ఊహించిన విధంగా బోనెల విజయ్ చంద్ర చేజేక్కించుకున్నారు. రాజకీయంగా బలమైన ప్రత్యర్థి అలజంగి జోగారావుపై 23,370 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఏడాది క్రితం ఎలాంటి అంచనాలు లేకుండా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించి తనదైన శైలిలో రాజకీయాన్ని నడిపి ఈ గెలుపును సాధించారు. అయితే ఈ గెలుపులో కూటమి భాగస్వాములైన జనసేన, బిజెపి కార్యకర్తల పాత్ర గణనీయమైనది. పార్వతీపురం నియోజకవర్గంలో 1,48,783 ఓట్లు పోలవ్వగా, విజయ్చంద్రకు 83,905 ఓట్లు రాగా, తమ సమీప ప్రత్యర్థి అలజంగి జోగారావుకు 59,491 ఓట్లు వచ్చాయి. మంగళవారం జరిగిన ఓట్ల 17 రౌండ్ల లెక్కింపులో ఏ ఒక్క రౌండ్లోనూ వైసిపి అభ్యర్థి జోగారావు తన ప్రభావాన్ని చూపలేకపోయారు. పార్వతీపురం మున్సిపాలిటీ, మండలంతో పాటు బలిజిపేట, సీతానగరం మండలాల్లోనూ ఊహించని విధంగా టిడిపికి ఓట్లు రావడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. 2004 నియోజకవర్గ విభజనలో ఎస్సీ నియోజకవర్గంగా మారిన పార్వతీపురం శాసనసభ్యులు ఎవరూ కూడా ఇంతవరకు రెండోసారి గెలవలేకపోవడం అనేది ఇక్కడ ప్రజలు సెంటిమెంట్గా భావిస్తున్నారు అదే పద్ధతిని కొనసాగిస్తూ అలజంగి జోగారావుకు కూడా నియోజకవర్గ ప్రజలు రెండవసారి అవకాశం ఇవ్వలేదు. ఈ సందర్భంగా విజయ్చంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఎన్నికల్లో ప్రస్ఫుటంగా కనిపించిందన్నారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గం ప్రజలు కూడా ఇక్కడ శాసనసభ్యుని పనితీరుపై అసంతృప్తిగా ఉన్నారనడానికి ఈ గెలుపే నిదర్శనమన్నారు. రాబోయే రోజుల్లో పార్వతీపురం పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా అవినీతిరహితంగా ప్రజలకు మంచి పరిపాలన అందించేందుకు తమ అధినాయకుడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పరిపాలన కొనసాగిస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా మూడో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి బత్తిన మోహనరావుకు 1640 ఓట్లు రాగా, నోటాకు 3465 ఓట్లు వచ్చాయి.

ప్రశాంతంగా కౌంటింగ్

లెక్కింపు ప్రకియను పర్యవేక్షించిన ఎన్నికల అధికారులు

ప్రజాశక్తి-విజయనగరం కోట, టౌన్

జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత మధ్య కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేశారు. లెండి ఇంజనీరింగ్ కళాశాలలో రాజాం, చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట, నెల్లిమర్ల నియోజకవర్గాలు, జెఎన్టియుజివిలో విజయనగరం, బొబ్బిలి నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు నిర్వహించారు. విజయనగరం నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 19 రౌండ్లలో, బొబ్బిలి ఓట్ల లెక్కింపు 19 రౌండ్లలో, చీపురుపల్లి లెక్కింపు 19 రౌండ్లలో, రాజాం ఓట్ల లెక్కింపు 21 రౌండ్లలో, నెల్లిమర్ల లెక్కింపు 18 రౌండ్లలో, ఎస్.కోట 20 రౌండ్లలో, గజపతినగరం ఓట్ల లెక్కింపు 19 రౌండ్లలో పూర్తి చేశారు.

జిల్లాలోని విజయనగరం పార్లమెంటు స్థానంతో సహా, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. పార్లమెంటు స్థానంలో టిడిపి అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడు, అసెంబ్లీ స్థానాలకు సంబంధించి టిడిపి అభ్యర్థులు విజయనగరంలో పూసపాటి అదితి గజపతిరాజు, బొబ్బిలిలో ఆర్విఎస్కెకె రంగారావు, ఎస్.కోటలో కోళ్ల లలితకుమారి, రాజాంలో కోండ్రు మురళీ మోహన్, గజపతినగరంలో కొండపల్లి శ్రీనివాసరావు, చీపురుపల్లిలో కిమిడి కళావెంకటరావు, నెల్లిమర్లలో జనసేన అభ్యర్థి నెల్లిమర్లలో లోకం నాగమాధవి విజయం సాధించారు. గెలుపొందిన అభ్యర్థులకు నియోజకవర్గ ఆర్ఓలు ధృవీకరణ పత్రాలను అందజేశారు.

జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియలో సుమారు 972 మంది సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభమయ్యింది. 8.30 గంటలకు ఈవిఎం ఓట్ల లెక్కింపు మొదలు పెట్టారు. సిసి కెమేరాలు, వీడియో రికార్డింగ్ చేస్తుండగా, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూములను తెరిచి, ఇవిఎంలను తరలించారు. రౌండ్ల వారీగా ఫలితాలను వెంటవెంటనే వెల్లడించారు. జిల్లా కలెక్టర్, విజయనగరం పార్లమెంటు రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి ఎంపి స్థానంలోని ఓట్ల లెక్కింపు స్వయంగా పర్యవేక్షించారు. విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ ఆర్ఒ, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, గజపతినగరం ఆర్ఒ ఎంవి సూర్యకళ, రాజాం ఆర్ఒలో జోసెఫ్, నెల్లిమర్ల ఆర్ఓ నూకరాజు, బొబ్బిలి ఆర్ఒ ఎ.సాయిశ్రీ, చీపురుపల్లి ఆర్ఒ బి.శాంతి, ఎస్.కోట ఆర్ఒ మురళీకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు సజావుగా పూర్తయ్యింది. జిల్లా కౌంటింగ్ పరిశీలకులు కౌంటింగ్ కేంద్రాల్లో ఉండి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. జిల్లా ఎస్పి దీపిక బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యింది..

పార్వతీపురం రూరల్ : జిల్లాలో మంగళవారం ఉద్యాన కళాశాల వేదికగా జరిగిన సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. పార్వతీపురం, పాలకొండ, సాలూరు, కురుపాం శాసనసభ స్థానాల నుండి గెలిచిన అభ్యర్థులకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు ధ్రువపత్రాలను అందజేయడంతో ఓట్ల లెక్కింపు కార్యక్రమం చివరి అంకానికి చేరుకుంది. లెక్కింపు అనంతరం ఇవిఎంలను జాగ్రత్తగా భద్రపరిచే కార్యక్రమంలో అధికారులు విద్యుత్తులయ్యారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి చేసిన కృషి ఫలించినందుకు ఆయనను ఎంతగానో అధికారులు అభినందిస్తున్నారు. ఉద్యాన కళాశాలలో జిల్లాలో నాలుగు శాసన సభ నియోజక వర్గాల ఇవిఎం ఓట్ల లెక్కింపుతో సహా అరకు పార్లమెంటు నియోజక వర్గానికి చెందిన మొత్తం పోస్టల్ బ్యాలెట్లు, నాలుగు శాసన సభ నియోజక వర్గాల పరిధిలోని పార్లమెంటు ఇవిఎం ఓట్ల లెక్కింపు నిమిత్తం 8 కౌంటింగ్ హాల్స్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు ఒక కౌంటింగ్ హల్ ఏర్పాటు చేశారు.

కౌంటింగ్ కేంద్ర వద్ద, పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుగానే 144వ సెక్షన్ అమలు అమలు చేయడంతో శాంతి భద్రతల పరిరక్షణ కు ఎంతగానో తోడ్పడింది. ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యా గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎస్పితో పాటు ఎఎస్సి, ముగ్గురు డిఎస్పిలు, 17మంది సిఐలు, 24 మంది ఎస్ఐలతో సహా 500 మంది పోలీస్ లతో పాటు ఒక కేంద్ర బలగంతో బ్రందోబస్తు నిర్వహించారు. జిల్లా ఏర్పడిన తర్వాత కౌంటింగ్ నిర్వహించడం ఇదే మొదటిసారి.